క్లుప్తంగా

13 మంది వలంటీర్లు రాజీనామా

కోవెలకుంట్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుస్తూ కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 13 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. రెండవ గ్రామ సచివాలయ పరిధిలో ఆరుగురు, ఐదవ సచివాలయ పరిధిలో ఐదుగురు, ఒకటి, మూడవ సచివాలయాల పధిలో ఒక్కొక్కరు చొప్పున రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను ఎంపీడీఓ సయ్యదున్నీసాకు అందజేశారు.

బనగానపల్లె రూరల్ : మండలంలోని రామక్రిష్ణాపురం గ్రామ సచివాలయ పరిధిలో విధులు నిర్వహించే 20 మంది వలంటీర్లు సోమవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ఈ మేరకు సచివాలయ కార్యదర్శి సందీప్ బాబుకు వంటీర్లు రాజీనామా పత్రాలను అందజేశారు. ప్రజలకు నిస్వార్థంగా ప్రభుత్వ సేవలు అందజేస్తున్న వలంటీర్ల పై చంద్రబాబునాయుడు తన అనుచరులతో ఈసీకి ఫిర్యాదు చేయించడం ఏ మాత్రం సమంజసం కాదని వలంటీర్లు సంపంగిమహేష్, సంపగి రాజశేఖర్, సంపంగి మోహన్, ఈశ్వరమ్మ, మహాలక్ష్మీ ఆందోళన వ్యక్తం చేశారు.

ఉపాధి కూలీ మృతి

బనగానపల్లె రూరల్ : మండలంలోని పెద్దరాజుపాళెం గ్రామానికి చెందిన ఉపాధి కూలీ రామచంద్రుడు(51)గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. స్థానికులు, ఏపీఓ హరికృష్ణ సమాచారం మేరకు రామచంద్రుడు, రమణమ్మ దంపతులు గ్రామంలో ఉపాధి కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. రామచంద్రుడు ఉదయం గ్రామ సమపంలో జరుగుతున్న ఉపాధి పనులకు వెళ్లారు.అయితే పని చేస్తుండగా గుండె నొప్పి రావడంతో కుప్పకూలాడు. తోటి ఉపాధి కూలీలు ఆయనను స్థానికంగా ఉండే ఓ ప్రైవేట్ వైద్యుడి వద్దకు తరలించారు. అయితే అప్పటికే రామచంద్రుడు మృతి చెందినట్లు ఏపీఓ హరికృష్ణ తెలిపారు. ఇన్‌చార్జీ ఎంపీడీఓ నాగరాజు, ఏపీఓ హరికృష్ణ వెంటనే మృతుడి ఇంటి వద్దకు వెళ్లి సంఘటన వివరాలు తెలుసుకుని సంతాపం వ్యక్తం చేశారు.

మంత్రి బుగ్గన చొరవతో గ్రామాల అభివృద్ధి


వెంకటగిరిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ బుగ్గన

బేతంచెర్ల: మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ, సింగిల్ విండో అధ్యక్షులు నారాయణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంకటగిరి, వీరాయపల్లె, రేపల్లె గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు లక్ష్మిరెడ్డి, గూని నాగరాజు, గ్రామ నాయకులు లక్ష్మి కాంతారెడ్డి, మురళీధర్‌రెడ్డి, గోపాల్ రెడ్డి, పరమేష్, రామకృష్ణ, గిడ్డయ్య ఆధ్వర్యంలో వారు ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయంలో జరిగిన సంక్షేమం , గ్రామంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు.

25 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక


వైఎస్సార్‌సీపీలో చేరిన కొండమనాయుని పల్లె గ్రామస్తులతో చల్లా కుటుంబ సభ్యులు

అవుకు: ఇటీవల టీడీపీలో చేరిన మండల పరిధిలోని కొండమనాయునిపల్లె గ్రామానికి చెందిన కొన్ని కుటుంబాలు సోమవారం ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. 25 కుటుంబాలు స్వచ్ఛందంగా ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు చల్లా సూర్యప్రకాశ్ రెడ్డి, ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీలో చేరిన పెద్దన్న, కోనేటి నాగరాజు, కోనేటి భాస్కర్, కోనేటి క్రిష్ణ, కోనేటి పెద్దన్న , శివుడు నాయక్, నొస్సం చంద్ర, నొస్సం మల్లేష్, కోనేటి శ్రీను, సుధాకర్, సుంకన్న, పెనుగొండ పెద్దన్న, వెంకటన్న, సురేష్, పరిగె చిన్న మద్దిలేటి, రవి, గోపాల ఈరన్న, కిట్టు, నడిపి ఈరన్న తదితరులు మాట్లాడారు. తమను టీడీపీ నాయకులు ప్రలోభాలకు గురి చేశారన్నారు. కొండమీది గ్రామాల్లోని ప్రజలందరం ఒకే తాటిపై ఉంటామని, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించుకుంటామని తెలిపారు.

వైఎస్సార్‌పీపీని గెలిపించాలి


మహిళలతో మాట్లాడుతున్న బుగ్గన అర్జున్‌రెడ్డి

డోన్ రూరల్ : వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి కోరారు. మండల పరిధిలోని సొంపురం, కామగానికుంట్ల గ్రామాలలో సోమవారం ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజ్‌కుమార్ యాదవ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, సోమేష్‌యాదవ్, సర్పంచ్ రాతన రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.


నల్లమేకలపల్లిలో 'మళ్లీ మీరే మా ఎమ్మెల్యే.. సార్' అంటున్న యువతి


గుడిపాడులో మంత్రి రోడ్‌షోలో పాల్గొన్న ప్రజలు


చంద్రపల్లిలో బుగ్గన ప్రసంగానికి విజిలేస్తున్న చిన్నారి

బుగ్గనకు అడుగడుగునా నీరా'జనం'

- ఐదుగ్రామాల్లో ఆర్థిక మంత్రి ఎన్నికల ప్రచారం, రోడ్‌షో
- ఘనంగా స్వాగతం పలికిన ఆయా గ్రామాల ప్రజలు
- జనం తరలిరావడంతో కిక్కిరిసిన వీధులు


చంద్రపల్లి గ్రామంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

ప్యాపిలి: ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. రెండు రోజులుగా గ్రామాల్లో పర్యటించిన మంత్రికి అడుగడుగునా జనం నీరాజనం పలుకుతున్నారు. సోమవారం మండల పరిధిలోని నల్లమేకలపల్లి, జక్కసానికుంట్ల, చంద్రపల్లి, గుడిపాడు, హెచ్‌ఆర్‌పల్లి గ్రామాల్లో మంత్రి ఎన్నికల ప్రచారం, రోడ్‌షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రితో సెల్ఫీ తీసుకునేందుకు యువత పోటీపడ్డారు. ప్రత్యేకించి తమ గ్రామాలు అని టీడీపీ నాయకులు గొప్పలు చెప్పుకునే నల్లమేకలపల్లి, చంద్రపల్లి గ్రామాల్లో మంత్రికి అపూర్వస్వాగతం పలికారు. నల్లమేకలపల్లిలో మంత్రితో సెల్ఫీ తీసుకున్న ఓ యువతి.. మళ్లీ మీరే మా ఎమ్మెల్యే.. సార్ అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చంద్రపల్లి గ్రామంలో మంత్రి మాట్లాడుతున్న సమయంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున స్పందించారు. స్థానిక టీడీపీ నాయకుడు (టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్‌ను ఉద్దేశించి) వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులు స్వాహా చేసి పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డాడని మంత్రి బుగ్గన ప్రస్తావించినప్పుడు మహిళలు సైతం స్పందించారు. యువత ఈలలు, చప్పట్లు కొడుతూ తమ మద్దతును స్పష్టం చేశారు. తండ్రి భుజంపై కూర్చున్న ఓ చిన్నారి సైతం విజిల్ వేసిన తీరు పలువురిని ఆకట్టుకుంది. గ్రామ వీధుల్లో కలియతిరిగిన మంత్రిని గ్రామస్తుల పెద్ద ఎత్తున అనుసరించారు. అనంతరం రాత్రి గుడిపాడులో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావడంతో వీధులు కిటకిటలాడాయి. ఎన్నికల కోడ్ తొలగిన తర్వాత గుడిపాడు చెరువుకు నీళ్ల నింపుతామని మంత్రి చెప్పగా గ్రామస్తులు చప్పట్లు కొడుతూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. హెచ్‌ఆర్‌పల్లి, జక్కసానికుంట్ల తదితర గ్రామాల్లో సైతం మంత్రి పర్యటన విజయవంతం అయ్యింది. మహిళలు మంత్రికి హారతిపట్టి స్వాగతించారు. కార్యక్రమంలో న్యాయవాది నాగభూషణం రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కమతం భాస్కర్ రెడ్డి, గడ్డం భువనేశ్వర్ రెడ్డి, నేరేడుచెర్ల చంద్రశేఖర్‌రెడ్డి, రాజా మురళీకృష్ణ, పర్వతం మధు, బషీర్, జయరామిరెడ్డి, గుడిపాడు పుల్లారెడ్డి, అశోక్ రెడ్డి, మూలింటి బైపురెడ్డి, మానికింద బైపురెడ్డి, ఇంద్రసేనారెడ్డి, చెన్నకేశవ, పరమేశ్ రెడ్డి, వెంకటార్జున, దశరథరామయ్య, భాస్కర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, దేవముని, తిరుమలరెడ్డి, బుడేన్‌సా, లక్ష్మిరంగయ్య తదితరులు పాల్గొన్నారు.


మంత్రి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన జలదుర్గం టీడీపీ నాయకులు, కార్యకర్తలు

జలదుర్గంలో టీడీపీకి భారీ షాక్

ప్యాపిలి: ఎన్నికలు సమీపించిన వేళ మండల పరిధిలోని జలదుర్గం గ్రామంలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. మాజీ ఎంపీపీ దివంగత ఆర్‌ఈ కృష్ణమూర్తి తనయుడు ఆర్‌ఈ కిరణ్, స్థానిక టీడీపీ నాయకులు వైబీ జయపాల్ నాయుడు, సుబ్బారెడ్డి, సంగాల మహేంద్ర, దేవేంద్ర, మధు, రమేష్ తదితరులతో పాటు 50 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం చంద్రపల్లి గ్రామానికి వచ్చిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సమక్షంలో వారు వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీలోకి చేరిన నాయకులు, కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. నాయకులు, కార్యకర్తలను తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకునే టీడీపీ సంస్కృతి వైఎస్సార్‌సీపీలో లేదని మంత్రి స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ విజయానికి చిత్తశుద్ధితో పనిచేసే ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని మంత్రి హామీ ఇచ్చారు.

టీడీపీని వీడి 20కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

డోన్ రూరల్ : మండల పరిధిలోని కొత్తబురుజు గ్రామానికి చెందిన 20 టీడీపీ కుటుంబాలు సింగిల్ విండో చైర్మన్ తిరునాంపల్లి తరుమల్‌రెడ్డి, కొత్తబురుజు వైఎస్సార్ సీపీ నాయకులు రంగనాథ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, పెద్ద నాయుడు, ఎంపీటీసీ నారాయణ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరాయి. ప్యాపిలి మండలం జక్కసానికుంట్లలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి బుగ్గన సమక్షంలో కొత్తబురుజుకు చెందిన తలారి మల్లికార్జున, పోగుల వెంకటరాముడు, మాజీ సర్పంచ్ బచ్చ పుల్లయ్య, బోయ నాగరాజు, బచ్చ తిమ్మగురుడు, రవి, పక్కీర, మహ్మద్, పాలుసాని రంగస్వామి, గొల్ల మహేష్, కదిరి రామాంజి, చిన్న నాయుడు, తలారి సంజీవుడు తదితరులు వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా అంకితభావంతో కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు.


వైఎస్సార్‌సీపీలో చేరిన కొత్తబురుజు గ్రామస్తులతో మంత్రి బుగ్గన

అభివృద్ధిని చూసి అండగా నిలవాలి


మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి అండగా నిలవాలని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రజలను కోరారు. వైఎస్సార్‌సీపీ కొలిమిగుండ్ల మండల ఇన్‌చార్జ్ కాటసాని ప్రసాదరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డితో కలిసి సోమవారం అబ్దుల్లాపురం, కోర్నపల్లె, తోళ్లమడుగు,ఉమ్మాయిపల్లె తండా, ఉమ్మాయిపల్లె గ్రామాల్లో జెడ్పీ చైర్మన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2024 మేనిఫెస్టోలో సీఎం వైఎస్ జగన్ పేద,మధ్య తరగతి ప్రజలు మరింత ఆర్థికాభివృద్ధి చెందేందుకు పథకాల పెంపు చేపట్టారని గుర్తు చేశారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో ఎంత మంచి జరిగిందో ఒక్క సారి ఆలోచించుకోవాలన్నారు. మే13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ములక రాజారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పులి రామకృష్ణారెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, శివారెడ్డి, రామసుబ్బారెడ్డి, కొండయ్య,పులి పెద్దిరెడ్డి, కిట్టయ్య, వెంకట్రాముడు, మనోహర్, సోమయ్య, ఓబుళరెడ్డి, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి

బనగానపల్లె: అర్హతే ప్రామాణికంగా పార్టీలు, కులమతాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మరోమారు పట్టం కట్టాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ,కోడలు మేధాశ్రీరెడ్డి ప్రజలను కోరారు. మండల పరిధిలోని నందవరం గ్రామం ఎస్సీ, బీసీ, ఎస్టీ కాలనీల్లో సోమవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వారు ప్రజలకు వివరించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీసుబ్బమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ దీవెనమ్మ, ఎంపీటీసీ శ్రీవేణి, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు పీఆర్ వెంకటేశ్వరరెడ్డి, పీఎల్ తులసిరెడ్డి, ఏవీ చెన్నారెడ్డి, పీఆర్ చిన్ని ఓబులరెడ్డి, దశరథరామిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శేషశేయనారెడ్డి, పార్థసారథిరెడ్డి, హరి, రమణ, ఆదిశేషు, పెద్ద వెంకటసుబ్బయ్య, చిన్నవెంకట సుబ్బయ్య, బాలయ్య, వెంకటరమణ, బద్రీ కరీముల్లా, ఆదాం రసూల్,పూలరాజు,వడ్డె వెంకటరమణ, గోగులసిద్దన్న మంజుల చిన్నవెంకటరాముడు, చాకలిసురేష్, మురళీ, రమణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వానికి పట్టం కట్టండి


జెండాపేటలో ప్రచారం చేస్తున్న ముస్లిం నాయకులు

బేతంచెర్ల: పార్టీలు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల ఆర్థికాభివృద్ధికి అండగా నిలిచిన సీఎం జగనన్న ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు అర్జున్ రెడ్డి ప్రజలను కోరారు. సోమవారం పట్టణంలోని 3,4 వార్డులో నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీకృష్ణ, కౌన్సిలర్ చింతల నాగిరెడ్డి, పట్టణ కన్వీనర్ ఖాజా, నాయకులు నాగరాజు, మనోహర్, పిట్టల జాకీర్‌తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా కాలనీలలో బుగ్గన అర్జున్ రెడ్డికి మహిళలు హారతులుపట్టి స్వాగతించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి ని గెలిపించాలని ప్రజలను బుగ్గన అర్జున్‌రెడ్డి కోరారు. అదేవిధంగా జెండా పేట, మెయిన్ బజారు కాలనీలలో ఉర్దూ అకాడమీ డైరక్టర్ ముర్తుజావలీ, ముస్లిం మైనార్టీ సోదరులు సలీం, సయ్యద్, వలీబాషా, సంధాని బాషా, అజాం ఎన్నికల ప్రచారం చేశారు. ఐదేళ్ల ప్రభుత్వ పాలనను వివరిస్తూ మరోమారు ప్రజల వద్దకే పాలనను ఆశీర్వదించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి


కోవెలకుంట్లలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ సర్పంచ్ లాయర్‌బాబు

కోవెలకుంట్ల: నవరత్న పథకాలతో ప్రతి కుటుంబానికి మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి మరోసారి పట్టం కట్టాలని కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ వాసగిరి సాయికృష్ణమూర్తి(లాయర్‌బాబు), వైఎస్సార్‌సీపీ యువనాయకుడు కర్రా తేజవర్ధన్‌రెడ్డి ప్రజలను కోరారు. సోమవారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలోని 1, 2 వార్డులో వారు ఎన్నికల ప్రచారం చేశారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కుల, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు వర్తింపచేసిందన్నారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు అక్బర్‌బాషా, నౌషాద్, నూర్‌బాషా, మునీర్, బషీర్, వైఎస్సార్‌సీపీ నాయకులు సహదేవరెడ్డి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మంగంపేటతండాలో ఎన్నికల ప్రచారం


మంగంపేటతాండాలో ప్రచారం చేస్తున్న కాండ్లావత్ శ్రీనివాస నాయక్

అవుకు: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని మంగంపేట తండాగ్రామంలో సోమవారం నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. సుగాలి కాలనీల్లో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కాండ్లావత్ శ్రీనివాస నాయక్, గిరిజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మానాయక్ పర్యటించి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ప్రజా శ్రేయస్సు కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను గ్రామాల్లో చేసిన అభివృద్ధిని వివరిస్తూ, కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో నాయకులు ఈశ్వర్ నాయక్, మద్దిలేటి నాయక్, రాముడు నాయక్, బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని సన్మానిస్తున్న స్వర్ణకారుల సంఘం నాయకులు

స్వర్ణకారుల సంపూర్ణ మద్దతు

బనగానపల్లె రూరల్ : వ్యాపారవర్గాల వారికి అండగా ఉండే నాయకుడిని ఆదరించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కాటసాని స్వగృహంలో బనగానపల్లె పట్టణానికి చెందిన స్వర్ణకారులు ఆత్మీయ సమావేశం జరిగింది. స్వర్ణకారులు ఎమ్మెల్యే కాటసానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో వ్యాపారస్తులపై జరిగే దాడులను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అరికట్టామని, వారికి అండగా నిలవడం జరిగిందన్నారు. పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు తనతోపాటు ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు అబ్దుల్‌ఫైజ్, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, స్వర్ణకారుల సంఘం సభ్యులు నూకల వెంకట సుబ్బయ్య, నూకల విజయుడు, నిజాం, అక్బర్, సునీల్, ఆది, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న అంటేే.. ప్రజలకు ఓ నమ్మకం


- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి


ఎన్నికల ప్రచారంలో భాగంగా ముదిగేడులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

సంజామల: రాష్ట్ర ప్రజలకు జగనన్న అంటే ఓ నమ్మకం, ఓ భరోసా అని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా చంద్రబాబు అంటే... అబద్ధాలకోరు.. మోసకారి అనే బిరుదు పొందారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడే జనన్నకు... మాయమాటలతో మభ్యపెట్టే బాబుకు చాలా వ్యత్యాసం ఉందని, టీడీపీ భూటకపు హామీలను నమ్మొద్దని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. మండల పరిధిలోని ముదిగేడు, ఆకుమల్ల, ఆల్వకొండ, రెడ్డిపల్లె గ్రామాలలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, ఉమ్మడి జిల్లాల ప్రచార జోనల్ ఇన్‌చార్జ్ పోచా శీలా రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పోచా శివారెడ్డి, చల్లా విక్రాంత్‌రెడ్డి, ఎంపీపీ పోచా రమాదేవి, మండల ఉపాధ్యక్షుడు కాచన రాజశేఖర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రామ్మోహన్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం, రోడ్‌షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన రోడ్‌షోలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. జగనన్న ప్రభుత్వ చేసిన సంక్షేమం, అభివృద్ధి కళ్ల ముందర కనపడుతుందని, ప్రజలు ఆశీర్వదిస్తే 2024లో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. జగనన్న ప్రభుత్వంలో అర్హత మేరకు ప్రతి కుటుంబానికి రూ.2 లక్షల నుంచి రూ.5లక్షల వరుకు లబ్ధి చేకురిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అమ్మఒడి, రైతు భరోసా, జగనన్న విద్య దీవెన, వసతి దీవెన, వైఎస్సార్ ఆసరా, జగనన్న తోడు, వైఎస్సార్ చేయూత, ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు... తదితర 32 సంక్షేమ పథకాల ద్వారా ప్రతి గడపకు లబ్ధి చేకూరిందన్నారు. 2024 మేనిఫెస్టోనూ సైతం జగనన్న ప్రతి వర్గానికి సంక్షేమం అందించాలని లక్ష్యంగా రూపొందించారన్నారు. భూటక హామీలు జగనన్న చేయరని, ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కాటసాని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్సీ బాబు,ప్రసాద్ రెడ్డి, నరసింహారెడ్డి, నారాయణ రెడ్డి, సాయి, అత్తర్ జావిద్ హుస్సేన్, సుబ్బు తల్లం, మద్దిలేటి పాల్గొన్నారు.

2014లో లేని బానిసత్వం.. 2024లో కనిపించిందా..?

- టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి తీరును తప్పుబట్టిన చల్లా కుటుంబ సభ్యులు


మాట్లాడుతున్న చల్లా రాజశేఖర్ రెడ్డి, చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

అవుకు: కొండమీది గ్రామాల్లో ప్రజలు బానిసత్వంలో ఉన్నారంటూ టీడీపీ నాయకులు మాట్లాడటం దారుణమని, బీసీ జనార్దన్ రెడ్డికి 2014 ఎన్నికల్లో కనిపించని బానిసత్వం 2024 ఎన్నికల్లో కనిపించిందా అని ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి, ముఖ్య నాయకుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. అవుకులోని చల్లా స్వగృహం వద్ద ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొండమీది గ్రామాలైన ఉప్పలపాడు, జూనూతల, కొండమనాయునిపల్లె పల్లెల ప్రజలతో చల్లా కుటుంబానికి ఎంతో అవినాభావ సంబంధం ఉందని, తాము పుట్టిన ఊర్లుగా భావిస్తామన్నారు. ఆ గ్రామాలపై తమకు ఉన్న ప్రేమతోనే ఆ గ్రామాల ప్రజలు చల్లా కుటుంబానికి ఏళ్ల తరబడి స్వచ్ఛందంగా మద్దతుగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి 2014 ఎన్నికల సమయంలో కొండమీది పల్లెల ఓట్ల కోసం దివంగతనేత చల్లా రామకృష్ణా రెడ్డిని యాచించిన విషయం మరిచిపోయినట్లున్నారని ఎద్దేవా చేశారు. ఆనాడు లేని బానిసత్వం ఇప్పుడు కనిపించిందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండమీది గ్రామాల ప్రజలు ఐక్యతగా ఉన్నారని, చిచ్చులు పెట్టొద్దని వారు బీసీకి సూచించారు. ఎన్ని కుట్రలు పన్నినా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విజయాన్ని అడ్డుకోలేరని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

విస్తృతంగా ఎన్నికల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న సప్తశైల రాజేష్ ప్రచారంలో పాల్గొన్న మహిళా కౌన్సిలర్లు

డోన్ : ప్రజల ఆర్థిక స్థితిగతులు మరింతగా మెరుగుపడాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి వేవాలని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. పట్టణంలోని 2, 3వ సచివాలయాల పరిధిలో కౌన్సిలర్లు దినేష్‌గౌడ్, సుంకన్న, వెంకట్రాముడు, రైల్వే నాగేంద్ర, ఆర్ట్ రమణ, పట్టణ పార్టీ అధ్యక్షులు కురుకుంద హరి, జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు పోస్టు ప్రసాద్, యువజన విభాగం అధ్యక్షులు ఆర్‌ఈ రాజవర్దన్‌ల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం విస్తృతంగా చేశారు.

- పట్టణ పరిధిలోని తారకరామనగర్, కేఈ కృష్ణమూర్తి నగర్ ప్రాంతాల్లో మున్సిపల్ వైస్‌చైర్మన్ జాకీర్‌హుసేన్, మహిళా కౌన్సిలర్లు కురుకుంద పద్మావతి, మిట్టా ఉమామహేశ్వరి, మేకల విమల, బోయ సుమలత, ఇంథియాజ్ కాలేషా, మాబున్ని, మౌలాభి, బోయ కళావతి, శివలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, సుకన్య, సువర్ణ, రవిరెడ్డి తదితరులు ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని వారు ప్రజలను కోరారు.